www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 7, డిసెంబర్ 2025
పేజీలు:4






జాటోతు కల్పన (బొత్తలతండ), గుగులోతు మాలిక (రామోజీతండ) బానోతు విజయ (జయరాం తండ)





జాటోతు దివ్య భారతి (టీక్యా తండ), ధరావత్ వినోద (వంపుతండ), బానోతు శంకర్ (బొమ్మ కల్లు)




# పెద్దవంగరలో ఆరు పంచాయతీలు ఏకగ్రీవం

## రాజకీయ సమీకరణలపై స్పష్టమైన సంకేతాలు

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-డిసెంబర్ 06:

పెద్దవంగర మండలంలో గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికలకు సంబంధించి ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. మొత్తం ౨౬ పంచాయతీలకు ౧౩౫ మంది సర్పంచ్ అభ్యర్థులు, ౪౪౦మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం స్థానిక ఎన్నికల పోరుకు భారీ ఆసక్తిని తెచ్చింది. అయితే చివరి క్షణాల్లో ఆరు పంచాయతీలు ఏకగ్రీవం కావడం, అక్కడి సామాజిక–రాజకీయ వాతావరణాన్ని స్పష్టం చేస్తోంది.

ఏకగ్రీవాలకు కారణాలు..

**స్థానికంగా బలమైన నాయకత్వం..**

కాండ్యాతండా, వంపు తండా, బొత్తలతండా వంటి గ్రామాల్లో స్థానికంగా ఒకే వర్గానికి బలమైన మద్దతు ఉండడం వల్ల ప్రత్యర్థులు బరిలోకి రాకపోవడం ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

సామాజిక సమైక్యత, గ్రామ పెద్దల పాత్ర

కొన్ని తండాలలో పెద్దలు కలసి మాట్లాడి ఏకగ్రీవానికి ప్రయత్నించడం, అనవసర ఖర్చులు, విభేదాలు తగ్గించాలన్న దృక్పథం కూడా ఈ నిర్ణయాలకు తోడ్పడింది. మిగతా 2లో..

## వీ.ఎస్.లక్ష్మీపురం బీఆర్ఎస్ అభ్యర్థి

# సుజాత, వెంకన్న గెలుపు వైపు పయనం..

## సుజాత వెంకన్నకే గ్రామస్తుల మద్దతు..

మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 4:

వివిస్ లక్ష్మి పురం గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సురుగు సుజాత వెంకన్న గ్రామంలో ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహించారు ఈ నేపథ్యంలో గ్రామస్తులు వీరికి భారీ మద్దతు పలుకుతూ దీవెనలు ఇస్తున్నారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని గ్రామస్తులను కోరారు వివిస్ లక్ష్మీ పురం అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు వివిస్ లక్ష్మి పురం గ్రామస్తులకు మేము అండగా ఉంటాము గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని గసురుగు సుజాత

మిగతా 2లో..




# లీకువీరులతో గుబులు

## అభ్యర్థులకు కోవర్టు టెన్షన్..టెన్షన్..

భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్(-డిసెంబర్ 06:

పంచాయతీ ఎన్నికల్లో బరిలోకి దిగిన అభ్యర్థులు లీకువీరుల కారణంగా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒక పార్టీలో అత్యంత రహస్యంగా చర్చించిన విషయాలు క్షణాల్లోనే ప్రత్యర్థి మిగతా 3లో..







జాటోతు కల్పన (బొత్తలతండ), గుగులోతు మాలిక (రామోజీతండ) బానోతు విజయ (జయరాం తండ)





జాటోతు దివ్య భారతి (టీక్యా తండ), ధరావత్ వినోద (వంపుతండ), బానోతు శంకర్ (బొమ్మ కల్లు)




# పెద్దవంగర మండలంలో ఆరు పంచాయతీల ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

### అభ్యర్థులపై ప్రజల నమ్మకం..

బానోతు శంకర్ నాయక్, ధరావత్ వినోద, జాటోతు కల్పన, జాటోతు దివ్య భారతి, గుగులోతు మాలిక, బానోతు విజయలు వంటి అభ్యర్థులు గ్రామాల్లో ఇప్పటికే సేవా కార్యక్రమాలలో చురుకుగా ఉండటం, వారిపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడడం ఏకగ్రీవానికి దారితీశాయి.

### పార్టీల వ్యూహాలు:

కొన్ని ప్రాంతాల్లో పార్టీ ఆధ్వర్యంలో అంతర్గత సర్దుబాట్లు జరిగి, పోటీని నివారించే ప్రయత్నాలు విజయవంతమైనట్లు తెలుస్తోంది.

### రాబోయే పోరు మరింత కఠినం

మొత్తం 26 పంచాయతీల్లో ఆరు ఏకగ్రీవం కాగా, మిగిలిన 20 పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు బరిలోనే ఉన్నారు. అక్కడ పోటీ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. పాత నాయకత్వానికి కొత్తతరం సవాల్ విసురుతుండగా, అభివృద్ధి, స్థానిక సేవలు, గ్రామ సమస్యల పరిష్కారం వంటి అంశాలు ప్రధాన చర్చాంశాలుగా మారనున్నాయి. ఆరు పంచాయతీల ఏకగ్రీవం, ఆ గ్రామాల్లో రాజకీయ స్పష్టత పెరిగినట్లు సూచిస్తోంది. ప్రజాదరణ, సామాజిక సమైక్యత, గ్రామ పెద్దల సమన్వయం ఈ ఫలితాలకు కీలకం. మిగిలిన గ్రామాల్లో ఎన్నికల జోరు పెరిగి, పోటీ మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.

## విఎస్ లక్షిపురం బిఆర్ఎస్ అభ్యర్థి సురుగు సుజాత వెంకన్న

# గెలుపు వైపు ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

వెంకన్న అన్నారు.గ్రామంలో ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమాలు అందే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా గ్రామం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వారు గ్రామస్తులతో అన్నారు ఒక్కసారి అవకాశం ఇచ్చి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని గ్రామస్తులను కోరారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సుజాత వెంకన్నకి భారీ మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి ఎస్ లక్ష్మీపురం అభివృద్ధి ప్రణాళిక ఈ క్రింది విధంగా హామీలు నెరవేస్తానని గ్రామ ప్రయాణికానికి హామీలు వాగ్దానం చేశారు

వి.యస్ లక్ష్మీపురం అభివృద్ధి ప్రణాళిక.

1. గ్రామంలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణం కోసం కృషిచేస్తాను.
2. గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయిస్తాను.
3. మన గ్రామంలోని పశువైద్యశాలను నిర్మించి నిరంతర చికిత్సలు అందేలా చేస్తాను.
4. విశాలమైన ఆట స్థలాన్ని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తాను.
5. గ్రామంలో మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మారుస్తాను.
6. గ్రామంలోని చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు మెరిట్ సాధించిన వారికి ప్రోత్సాహం అందిస్తాను.
7. నూతన సైడ్ కాలువల నిర్మాణం కోసం



కృషిచేస్తాను.

8. గ్రామంలోని బడి అభివృద్ధికు కృషిచేస్తాను.
9. గ్రామంలోని మల్లన్న స్వామి గుడిని అభివృద్ధి చేస్తాను.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లీకువీరులతో గుబులు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలకు చేరిపోవడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అప్రమత్తమైపోతున్నాయి.ఎవరిని నమ్మాలో, ఎవరిని అనుమానించాలో అర్థంకాని పరిస్థితిలో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజల స్పందనను తెలుసుకుంటున్న క్రమంలో, ఎవరు ఎలా స్పందించారో ఆ సమాచారాన్ని పూసగుచ్చినట్లు అవతలి గుత్తుకి చేరవేస్తున్న లీకువీరులు పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతున్నారు. దీంతో ప్రత్యర్థులు వెంటనే వ్యూహాలు మార్చుకొని ఆ ఓట్లు తమ వైపుకు తిప్పుకునేలా ఎత్తులు రచిస్తున్నారు. పార్టీ అంతర్గత సమాచారం బయటకు వెళ్లిపోవడం వల్ల ప్రధాన అభ్యర్థులకు ప్రమాదం పొంచి ఉండటం గమనార్హం.

# సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవాల పర్వం

**కరీంనగర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 6:**

జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగే తిమ్మాపూర్, మానకొండూర్, చిగురుమామిడి, గన్నేరువరం, శంకరపట్నం మండలాల్లో నామినేషన్ల ఉపసంహరణ పూర్తయింది. దీంతో అధికారులు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను వెల్లడించి, సర్పంచ, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ఐదు మండల్లాలోని 113 గ్రామపంచాయతీల్లో రెండు సర్పంచ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 1,046 వార్డుల్లో 202 వార్డులకు సింగిల్ నామినేషన్లు వచ్చాయి. తిమ్మాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ఎనిమిది వార్డులు, మానకొండూర్ మండలంలోని 10 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

తిమ్మాపూర్ మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో సర్పంచ స్థానాలకు 97 మంది పోటీలో ఉన్నారు. 212 వార్డుల్లో 38 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 174 వార్డుల్లో 539 మంది పోటీపడుతున్నారు.

గన్నేరువరం మండలంలోని 17 గ్రామపంచాయతీలకు గోపాల్పూర్, పీచుపల్లి సర్పంచ పదవులు ఏకగ్రీవమయ్యా యి. 56 మంది బరిలో ఉన్నారు. గోపాల్పూర్ సర్పంచగా ఆకుల కవిత (కాంగ్రెస్), పీచుపల్లిలో సామ రాజిరెడ్డి (బీజేపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని 140 వార్డులకు 48 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన వార్డుల్లో 254 మంది పోటీలో నిలిచారు.

శంకరపట్నం మండలంలోని 27 గ్రామపంచాయతీల్లో సర్పంచ స్థానాలకు 111 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 240 వార్డులకు 48 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 192 వార్డుల్లో 493 మంది బరిలో నిలిచారు.

మానకొండూర్ మండలంలోని 29 గ్రామాల్లో సర్పంచ పదవులకు 99 మంది పోటీలో ఉన్నారు. 280 వార్డుల్లో 55 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 225 వార్డుల్లో 641 మంది పోటీపడుతున్నారు.

చిగురుమామిడి మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సర్పంచ పదవులకు 75 మంది పోటీలో ఉన్నారు. 174 వార్డుల్లో 13 ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 161 వార్డుల్లో 467 మంది పోటీలో ఉన్నారు.

మొదటి విడత ఎన్నికలు జరిగే ఐదు మండలాల్లోని 92 గ్రామపంచాయతీలు మూడు సర్పంచు పదవులు ఏకగ్రీవమయ్యాయి. 89 సర్పంచు పదవులకు 438 మంది బరిలో ఉన్నారు. 866 వార్డుల్లో 270 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన వార్డుల్లో 1,581 మంది పోటీలో ఉన్నారు. మూడో విడతలో జరిగే గ్రామపంచాయతీల్లో నామినేషన్ల పరిశీలన పూర్తయింది.



## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ముద్దు పటేల్ ఇంటింటా ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్. 7**

సదాశివపేట మండలం సూరారం గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ముద్దు పటేల్ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముగ్ధం పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసమై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గ్రామంలో మరింతగా అభివృద్ధి వైపు తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీకి నర్సయ్య రాజీనామా బిఆర్ఎస్ లో చేరిక

**వేములపల్లి(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 6**



కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వంద వైఖరికి నిరసనగా మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెరుగు నర్సయ్య శనివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మెరుగు నర్సయ్య తన మద్దతు దారులతో కలిసి ఆమనగల్లు గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వలంపట్ల లక్ష్మమ్మ కు మద్దతుగా టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఅర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుందెన కమలమ్మ ఇంటింటా ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 6**



సదాశివపేట మండలంలోని నందికంది గ్రామంలో సర్పంచు ఎన్నికల్లో బాగంగా బి అర్ ఎస్ బలపరచిన కుందెన రాజు తల్లి కుందెన కమలమ్మ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించిన . కుందన ఆశాజ్యోతి కుందన ప్రకాష్ . నంది కంది గ్రామ సర్పంచ్ గా కుందెన కమలమ్మ ను బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మహిళలు కుందేన అనిత, నాగేంద్రమ్మ, లక్ష్మి , రత్నమ్మ , రాధమ్మ , సునీత , లక్ష్మి , ఈశ్వరమ్మ , చంద్రకళ , రత్నమ్మ , అంగడిపేట యాదమ్మ , కోర్పోల్ అంజమ్మ , కిష్టమ్మ , మన్నె బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రంగని మనిషా బాలరాజు గౌడ్ ఇంటింటా ప్రచారం



**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 6**

పెద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంగని మనిషా బాలరాజు గౌడ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మీ విలువైన ఓటును రిమోట్ గుర్తుకే వేయాలని ఓటర్లను వేడుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రంగని మనిషా బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్కు పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. సర్పంచ్ గా గెలిచినట్లయితే గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పరచి రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీసుకొస్తానన్నారు. ఈ ప్రచారంలో భారీ ఎత్తుగా యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ముబారక్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మ్యాథరి సత్తెమ్మ

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 6**



సదాశివపేట మండలంలోని ముబారక్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మ్యాథరి సత్యమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మ్యాథరి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలు ఉచిత బస్సు ,సన్న బియ్యం ,ఇందిరమ్మ ఇల్లు పథకాలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమం కోసమే నెరవేర్చిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి మీ విలువైన ఓటును ఉపయోగపడాలన్న గ్రామం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ల అభ్యర్థులు బంగారు కృష్ణ , మ్యాతరి రాబిన్, డప్పు రోజా వెంకటేశం, ముచ్చర్ల అపర్ణ, మన్నె గోపాల్, మన్య సుమలత, ముచ్చర్ల తారమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## వెల్టూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తొంట కిష్టయ్య



**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 6**

సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి తొంట కిష్టయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ వైఫల్యాల్లను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొంట దేవయ్య, శ్యామ్నగారి మొగులమ్మ, తుడు%శీ% కిష్టయ్య, నాగోల్ల బాలమణి, బోయిని మురళి, నాయికోటి పవిత్ర, గడ్డమీద శ్రీనివాస్, తాడి సురేష్, తలారి చంద్రయ్య, మల్లేపల్లి వెంకటలక్ష్మి ప్రచారంలో భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన నాగవెల్లి మధు

**వేములపల్లి(నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 6**

కాంగ్రెస్ పార్టీకి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు వేములపల్లి సీనియర్ నాయకుడు నాగవెల్లి మధు ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పార్టీలో మారుతున్న సమీకరణాల కారణంగా పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు సరియైన గుర్తింపు ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురి అయ్యి రాజీనామా చేస్తున్నట్టు చెప్పారు.ఇకనుండి పార్టీకి పార్టీ సభ్యత్వానికి తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 06 భీమదేవరపల్లి :**



మండలం లోని గాంధీనగర్‌లో గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ సమానత్వం, న్యాయం, కుల నిర్మూలన కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడని, నేటి ప్రజాస్వామ్యానికి దారి చూపిన మహోపాధ్యాయుడని పేర్కొన్నారు. మనకు లభించిన ఓటు హక్కు బాబాసాహెబ్ అందించిన అతి గొప్ప వరమని గుర్తుచేశారు. అంబేద్కర్ వర్ధంతిని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గొర్రె థామస్, సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి రాజయ్య, తాళ్లపల్లి విద్యాసాగర్, గజవెల్లి మురళి, బుర్ర సమ్మయ్య, కనకతార, తూముల ఎల్లయ్య, ఇమ్మడి విజయ్‌కుమార్, శిఖ కొమురయ్య, శిఖ చిరంజీవి, తాళ్లపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులతో అడెల్లి రవీందర్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 6

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు తో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్బంగా రామచంద్రరావు జిల్లా రాజకీయాలపై చర్చించారు.పార్టీ రానున్న రోజుల్లో అనేక కార్యక్రమాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు ఉంటాయని తెలంగాణాలో కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేయాలని సూచించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 6



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా వారికీ పూల మాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడే విశ్వనాథం, గొంగుళూరి ప్రభు, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, శరత్ చంద్ర, ప్రేమ్ కుమార్, రవి, వెంకన్న, చిరు యువ సైన్యం మణి, లాజర్, వాజీద్,దిలీప్, నవీన్,చంటి, నాగరాజ్, జీవన్,ఎల్లేష్, భరత్, లడ్డు ,నరేష్, శ్రీను, వినోద్, సన్నీ,సుమన్,నందు, టోనీ, అడ్డు ,శశి, మతీన్, శివ, రాహుల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా పూల మాలవేసి నివాళులు అర్పించిన %దీ=ూ% రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్. ఈ కార్యక్రమం లో %దీ=ూ% నాయకులు రేజింతల్ సత్యనారాయణ , మాజీ కౌన్సిల్ సభ్యులు చౌదరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నరు.

# రెండేళ్లుగా మామీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?

## అసమర్థ పాలనతో ఎగిరెగిరి పడుతున్నావ్ రేవంత్

## సిఎం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,డిసెంబరు6 (నేటి ఫోకస్ న్యూస్):** రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీశారు. ఈమేరకుసీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శు నకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు.

నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్దాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు.

రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు.



# గెలిపిస్తే... కుటుంబంలో ఒకరికి బీమా

నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 06 భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో యు-వత రాజకీయాల్లో ముందుకు వస్తున్న తరుణంలో వార్డు అభ్యర్థి నడిగోటి నరేష్ వినూత్న హామీతో చర్చనీయాంశంగా మారాడు. సంప్రదాయ రాజకీయాలకంటే భిన్నంగా, తాను గెలిస్తే తన వార్డులోని ప్రతి కుటుంబంలో ఒకరికీ ఐదు సంవత్సరాల పాటు రెండు లక్షల బీమా అందిస్తానని ప్రకటించాడు. కుటుంబ భద్రతను ప్రాధాన్యం ఇచ్చిన ఈ అరుదైన మ్యానిఫెస్టో గ్రామం నుంచే మండలానికి చేరి పెద్ద చర్చను రేగిస్తోంది. యువత ఆలోచనలను ప్రతిబింబిస్తూ అభివృద్ధి, బాధ్యత, భద్రతలపై దృష్టి పెట్టిన నరేష్ హామీలు ఓటర్లలో సానుకూల స్పందనను తెచ్చాయి. ఈ ఎన్నికల్లో యువ నాయకత్వానికి కొత్త దిశ చూపుతున్న ట్రెండ్‌సెటర్‌గా నరేష్ నిలుస్తున్నాడు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

## ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా

## కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం

## రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,డిసెంబరు6 (నేటి ఫోకస్ న్యూస్):** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.

కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు